01ATP07F_01ATP07F.qxd 07-11-2025 PM 11:17 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 08 నవంబర్ 2025 పేజీలు : 04

సత్యసాయి విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం

పుట్టపర్తి టౌన్, నవంబర్ 07, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయంలో అధికారులు,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కళ్యాణ్ దుర్గం లో కనకదాస విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం ఉమ్మడి జిల్లాల పర్యటనకు శుక్రవారం సాయంత్రం 4:15 నిమిషాలకు పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ బాబు కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ ,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ,జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ , ఎంపీలు పార్థసారథి అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎమ్మెస్‌రాజు ,బండారి శ్రావణి, కందికుంట వెంకటప్రసాద్,దగ్గుపాటి వెంకట ప్రసాద్,అమిలినేనిసురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే హనుమంతురాయ్ చౌదరి ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. సత్య సాయి బాబా చిత్రపటాన్ని నారా లోకేష్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బహుకరించారు. ఈ నవంబర్ మాసంలో పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాలకు ముఖ్య అతిథిగా పుట్టపర్తికి రావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానించారు. సత్య సాయి బాబా ఆశీస్సులతో బాబా ఉత్సవాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే సింధూర రెడ్డికి హామీ ఇచ్చారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వందవ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించి జీవో మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పల్లె సిందరా రెడ్డి మంత్రి నారా లోకేష్ బాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

అనంతపురంలో ఘనంగా 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవములు ప్రారంభం

రెవెన్యూ క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్ జి.జయలక్ష్మి

ప్రారంభం సందర్భంగా జ్యోతిని వెలిగిస్తున్న సిసిఎస్ఏ స్పెషల్ సిఎస్జి ,జయలక్ష్మి, జెండా ఆవిష్కరిస్తున్న సిసిఎస్ఏ స్పెషల్ సిఎస్ జి, జయలక్ష్మి పావురాన్ని ఎగరేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం అనంతపురం నగరంలోని ఆర్టీటీ స్టేడియంలో 7, 8, 9వ తేదీలలో 3 రోజుల పాటు నిర్వహించే 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ , స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఉమ్మడి జిల్లాల జాయింట్ కలెక్టర్ లు శివ్ నారాయణ్ శర్మ, మోర్య భరద్వాజ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వందేమాతరం 150వ స్మారకోత్సవాల సందర్భంగా సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, తదితరులు వందేమాతరం జాతీయ గీతం ఆలాపన చేశారు. కార్యక్రమంలో ముందుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన రెవెన్యూ ఉద్యోగులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీసీఎల్ఏ, స్పెషల్‌సిఎస్ జి.జయలక్ష్మి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు,సాంస్కృతిక ఉత్సవ ములను నిర్వహించడం జరుగుతోందని, 26 జిల్లాల నుంచి వచ్చిన రెవెన్యూ టీమ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ క్రీడలు జరుపుకోవడం చాలా అవసరం రెవెన్యూ ఉద్యోగులు అందరూ పనిలో కూడా ఇదేస్ఫూర్తితో పనిచేయాలి..మంచి వాతావరణంలో ఎక్కువ సేవలు అందించడానికి క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ క్రీడలు నిర్వహించేందుకు రెవెన్యూ అసోషియేషన్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మంచిగా పని చేశారు. ఒక టీమ్ గా కలిసి పనిచేయాలి.. ఉద్యోగులంతా మంచి ఉత్సాహభరిత వాతావరణంలో క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ చాలా సంతోషం.. అనంతపురం జిల్లాలో మొట్టమొదటి సారి 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడలను విజయవంతం చేయాలన్నారు. ఎటువంటి ఉల్లంఘనలు లేకుండా క్రీడా స్ఫూర్తితో ఈ క్రీడలు నిర్వహించాలని కోరారు. రెవెన్యూ సిబ్బంది ప్రతి రోజు ఏదో ఒక పని మీద ఉంటారని, టీమ్ స్ఫూర్తితో ఎలాంటి ఒత్తిడిలు వచ్చినా కలిసి పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికి 6 సార్లు రెవెన్యూ క్రీడోత్సవాలు నిర్వహించామని, శుక్రవారం మిగతా 3 లో...

సమావేశంలో మాట్లాడుతున్న సిసిఎస్ఏ స్పెషల్ సిఎస్ జి. జయలక్ష్మి,సమావేశంలో మాట్లాడుతున్న అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు , సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ ,ఆనంద్

వివాదాస్పద మైనింగ్ లీజుల్లో సరిహద్దుల మాయం

సరిహద్దులను పరిశీలిస్తున్న సర్వే బృందం , ఓబుళాపురం లీజు గనుల్లో సర్వే నిర్వహిస్తున్న లిడార్

డి.హిరెహాళ్ నవంబరు 7 ప్రభాతవార్త

డి.హిరెహాళ్ మండల పరిధిలోని వివాదాస్పదం కు తెరలేపిన ఐదు మైనింగ్ లీజుల్లో సరిహద్దు రాళ్ల మాయం కావడంతో సర్వేకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం మండల పరిధిలోని ఓబులాపురం, హెచ్.సిద్దాపురం మైనింగ్ లీజుల్లో సర్వేబృందం చేపట్టిన సరిహద్దుల లిడార్ సర్వేకు అంతరాయం కలుగుతుండడంతో సరిహద్దురాళ్ల గుర్తింపులో కొంతమేర జాతకం జరుగుతోంది. సర్వే బృందం అధికారులు లీజుల సరిహద్దుల విషయమై ఎటు తేల్చలేకుండ సమాలోచనలతో సర్వే కొంతమేర జాప్యం జరుగుతోందని సర్వే బృందం సభ్యులు చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. గాలి జనార్దనరెడ్డి కి చెందిన ఓబులాపురం పరిధిలోని ఓఎంసి 1, ఓఎంసీ 2, ఏఎంసీ, హెచ్ సిద్దాపురం పరిధిలోని సర్వే నంబర్ 1లోని వై మహాబలేశ్వరప్ప కు చెందిన వై.ఎం, ఎస్.కె. మోడీ కి చెందిన బి ఐ ఓ పి మైనింగ్ లీజుల్లో 41 సరిహద్దుల రాళ్లు ఉండగా 24 సరిహద్దుల రాళ్లు మాత్రమే సర్వే బృందం అధికారులు గుర్తించగలిగారు. ఈ నేపథంలో ఆయా మైనింగ్ లీజుల పరిధిలోని మరో 21 సరిహద్దు రాళ్లు లభ్యం కాకపోవడంతో సర్వే బృందం అధికారులు మలుగుల్లాలు పడుతూ ఈ సరిహద్దులను ఎలా వెలికితీయాలని శతవిధాలా ప్రయత్నం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఐదు మైనింగ్ లీజుల్లో ఆయా లీజుల సరిహద్దులను కలిపే రాళ్లు ఎలా మాయమయ్యాయన్న సమాచారాన్ని గతంలో ఆయా లీజుల్లో విధులు నిర్వహించి మైనింగ్ తవ్వకాలు జరిపిన మేనేజర్లు సరైన సమాచారాన్ని సర్వేబృందంకు వివరించడంలో విఫలమవుతున్నట్లు తెలిసింది. ఓఎంసీ, ఏఎంసి, వైఎం, బిఐఓపి మైనింగ్ లీజుల్లో లిడార్ సర్వే శనివారంతో ముగియనుందని పూర్తిస్థాయిలో సరిహద్దు రాళ్లు గుర్తించి నిర్ధారించేందుకు సర్వే కొనసాగనుందని సర్వే బృందం అధికారులు తెలిపారు. ఆయాగ్రామాలమధ్య మైనింగ్ లీజులకు సంబంధించిన గ్రామాలసరిహద్దురాళ్ళను ఏర్పాటు చేస్తే లీజుల మధ్య సరిహద్దు రాళ్లు గుర్తించడం సులభతరం అవుతుందని మైనింగ్ లీజులకు సంబంధించిన యజమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు అతిక్రమించి అక్రమ మైనింగ్ తవ్వకాలు చేపట్టినందునే ఈ లీజులు వివాదాస్పదంగా మారాయని, మైనింగ్ లీజుల మధ్య సరిహద్దు రాళ్లు మాయమయ్యాయని పలువురు మైనింగ్ లీజు యజమానుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలతో మైనింగ్ లీజుల్లో ప్రస్తుతం కొనసాగుతున్న సర్వే ద్వారా ఎంతవరకు న్యాయం జరుగుతుందని ఈ సర్వే కూడా గతంలో లాంటి సర్వేలు లాగే అసంపూర్తిగా నిలువనుందా అని మైనింగ్ లీజుల యజమానులతో పాటు ఈ ప్రాంతంలోని ప్రజలు, కార్మికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సర్వే బృందం సభ్యులు ఐదు బృందాలుగా విడిపోయి మైనింగ్ లీజుల్లో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్ డీడీలు జయరాజ్, హరికృష్ణ, మండల సర్వేయర్ రవితేజ, మైనింగ్ ఏజి పెద్దరెడ్డి బృందం, అటవీశాఖ ఆర్ ఎఫ్ ఓ రామచంద్రుడు, డిఆర్ఓ దామోదర్ రెడ్డి బృందం, వీఆర్వోలు బాలాజీనాయక్, వరదరాజులు, వీఆర్ఏలు ఫణి, నాగరాజు, రమేష్, నింగప్ప పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖలో ఇష్టారాజ్యం...!

- కార్యాలయం పని వేళల్లో సమయాన్ని వృధా చేయిస్తున్న ఓ పర్యవేక్షకులు
- ఏ శాఖలో లేని విధంగా విజిటర్స్ రిజిస్టర్ ఏర్పాటు చేసిన వైనం

కార్యాలయం పని వేళల్లో ఉద్యోగులతో కలిసి టీ క్రాఫీ తాగి మాట్లాడుతున్న పర్యవేక్షకులు, ఉద్యోగులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధన ప్రకారంగా కింద స్థాయి ఉద్యోగులతో పనులు చేయించాల్సిన బాధ్యత పర్యవేక్షకులపై ఉంది. కానీ ఓ పర్యవేక్షకులు తన బాధ్యతను మరిచి కార్యాలయం పని వేళల్లో తనతోపాటు ఉద్యోగులను కూడా టీ/కాఫీ త్రాగడానికి బయటకు పిల్చుకు వెళుతూ సమయాన్ని వృధా చేయిస్తున్నారు. కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలుకు బ్యాకప్ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ నిబంధన లేకపోయినప్పటికీ, ఏ ప్రభుత్వ శాఖలో లేని విధంగా కార్యాలయంలో విజిటర్స్ రిజిస్టర్ ఏర్పాటు చేయించడం పలు విమర్శలకు దారితీస్తుంది. అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత పర్యవేక్షకులపై ఉంది. కానీ అక్కడ ఉన్న ఇద్దరు లో ఓ పర్యవేక్షకులు తన బాధ్యతను మరిచి కార్యాలయం పని వేళల్లో ఉద్యోగులను టీ/ కాఫీ త్రాగడానికి బయటకు పిల్చుకు వెళ్తున్నారు. తిరిగి రావడానికి దాదాపు 20 నిమిషాలు సమయం పడుతుంది. అలా రోజుకు రెండు మూడు సార్లు వెళ్లి రావడం వలన దాదాపు గంట సమయం వృధా చేయిస్తున్నారు. అంతేకాకుండా ఉదయం కొంత ఆలస్యంగా విధులకు హాజరవుతున్నారు. తిరిగి మధ్యాహ్నం భోజనానికి వెళ్లి ఆలస్యంగా వస్తున్నారు. దీనిపై వార్తపత్రికలో కథనాలు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిడి ను ఆదేశించారు. పర్యవేక్షకులు, ఉద్యోగులు కార్యాలయం పనివేళలను వృధా చేయ కూడదని, సమయపాలన పాటించాలని సర్క్యులర్ జారీచేయడంజరిగింది. అలాగే నోటీసులు కూడా జారీ చేయడం జరిగింది. అలా రెండోసారి కూడా సర్క్యులర్ జారీ చేశారు. అయినా కూడా ఆ పర్యవేక్షకులు శుక్రవారం పలువురు ఉద్యోగులతో ఉదయం 11 గంటలకే టీ/కాఫీ త్రాగడానికి బయటకు వెళ్లడం జరిగింది. అక్కడ టీ/కాఫీ తాగడం తర్వాత వెంటనే కార్యాలయానికి వెళ్లకుండా అక్కడే ఉండి ఉద్యోగులతో పిచ్చపాటిగా మాట్లాడుతూ కొంతసేపు సమయాన్ని వృధా చేయడం గమనార్హం. కార్యాలయం పనివేళల్లో సమయాన్ని వృధాచేయకూడదని, సమయపాలన పాటించాలని డిడి రెండు సార్లుసర్కులర్ జారీ చేసిన విషయం ఆ పర్యవేక్షకులకు తెలిసినప్పటికీ.... డిడి కనకదాసు రాష్ట్రస్థాయి వేడుకలు ఏర్పాట్లులో బిజీగా ఉన్నారని, కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలుకు బ్యాకప్ లేదని వాటిని ఆసరాగా చేసుకుని ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బలంగా నిలబడుతున్నాయి.

నిబంధన లేనప్పటికీ విజిటర్స్ రిజిస్టర్ ఏర్పాటు:

వివిధ పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే విజిటర్స్ (ప్రజలు), న్యూస్ కవరేజ్ కోసం వచ్చే పాత్రికేయులతో విజిటర్స్ రిజిస్టర్లో సంతకాలు చేయించుకోవాలని ప్రభుత్వ నిబంధన లేదు. కానీ జూన్‌లో బదిలీపై వచ్చిన ఆ పర్యవేక్షకులు ఆ రెండు నెలల తర్వాత నుండి కార్యాలయంలో విజిటర్స్ రిజిస్టర్ ఏర్పాటు చేయించి, అందులో కార్యాలయానికి వచ్చే ప్రజలు, పాత్రికేయులుతో సంతకాలు పెట్టించాలని ఒక జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు అటెండర్లకు చెప్పడం జరిగింది. ఒకవేళ ఈ నిబంధన ఉంటే గతంలో పనిచేసిన పర్యవేక్షకులు విజిటర్స్ రిజిస్టర్ ఎందుకు పెట్టలేదు, ఒకవేళ వారికి ఈ నిబంధన తెలియకపోతే ఆ పర్యవేక్షకులు ఈ జిల్లాకు జూన్ లో వస్తే అప్పటినుంచి విజిటర్స్ రిజిస్టర్ ఎందుకు ఏర్పాటు చేయలేదు, రెండు నెలల తర్వాత ఎందుకు ఏర్పాటు చేశారో అన్నది ఆయనకే తెలియాలి. దీనిపైన దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తే.... మీకు ఇబ్బంది అయితే పెట్టొద్దు అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అయితే ఇలా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విజిటర్స్ రిజిస్టర్ ఏర్పాటు చేయడం, కార్యాలయం పని వేళల్లో ఉద్యోగులతో పాటు తాను కూడా సమయాన్ని వృధా చేస్తున్న ఆ పర్యవేక్షకులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నవి వేచి చూడాల్సిందే. దీనిపైన వివరణ అడగడానికి డిడికి ఫోన్ చేస్తే స్పందించలేదు.

కోటి సంతకాలతో కూటమి మెడలు వంచుతాం..!!

నిరంకుశత్వంతో ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే ఉద్యమాలు పుడతాయి

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అలా పుట్టిన ఉద్యమమే కోటి సంతకాల సేకరణ

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ గోరంట్ల మండలంలో కోటి సంతకాల సేకరణ

జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి ఉషశ్రీ చరణ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి , సంతకాల సేకరణలో వాటి జిల్లా అధ్యక్షురాలు

గోరంట్ల నవంబర్ 7 ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమం కూటమి ప్రభుత్వ పాతరకు కారణం కాబోతోందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషాశ్రీ చరణ్ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమ భాగంగా వైద్య విద్యను కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు దూరం చేయబోతోందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏనాడూ కూడా సొంత బలంతో గెలవలేక పోయాడని, దత్తపుత్రుడు ఆర్భాటాన్ని ప్రజలు నమ్మబట్టే గత సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ఇప్పుడు ప్రజలు నిజం తెలుసుకొని జగన్‌మోహన్ రెడ్డి నిజాయితీని విశ్వసనీయతను నమ్ముతున్నామని అంటున్నార న్నారు. 2029లో వైఎస్సార్సీపీ కార్యకర్తల పాలన ప్రారంభం కాబోతోందని జగన్ 2.0కి రథసారథులు కార్యకర్తలే అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడివి చెత్త ఆలోచనలు అని, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని డిమాండ్‌చేశారు. స్వార్థం కోసం ఇలాంటి కుట్రకు తెరతీయడం సబబు కాదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటుపరంపై రాష్ట్రప్రజలు మండిపడుతున్నా కూటమి పాలకులల్లో ఏమాత్రం చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదాలోచనతో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పనులు అంతంత మాత్రమేనని, ప్రచారంలో మాత్రం ఆహా..ఓహో.. అని డప్పు కొట్టుకుంటోందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడం చంద్రబాబుకు ఎన్నటికీ చేతకాదన్నారు. మూడేళ్లు గడిస్తే రెడ్ బుక్ రాజ్యాంగం తుడిచిపెట్టుకు పోతోందన్నారు. కూటమిని కూకటి వేళ్లతో పీకేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం మల్లాపల్లి పంచాయతీ పరిధిలోని మోట్రపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణలో ఉషశ్రీ చరన్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, బాలన్న గారి పల్లి పోతుల రామకృష్ణారెడ్డి, మేజర్ పంచాయితీ ఉపసర్పంచ్ రాజారెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, రాణా ప్రతాప్ సింగ్, పులేరు ఉపసర్పంచ్ శ్రీనివాసులు, సురేష్ రెడ్డి, సంపత్ కుమార్, భాను ప్రకాష్ రాయదు, జొన్న ఆంజనేయులు, వార్డు మెంబర్ సుభహాన్, మల్లాపల్లి బాబావలి, మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి,నజురుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకు పరిస్కారం చూపిస్తాం

- విజన్ యాక్షన్ యూనిట్ ఏర్పాటు - ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో సమూల మార్పులు తీసుకొస్తాం - రాయదుర్గం ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం నవంబర్ 07ప్రభాతవార్త

ఆర్థిక వ్యవహారాలతో సంబంధంలేని ప్రతి ప్రజా సమస్యలకు పరిస్కారం చూపిస్తామని, ప్రతిసమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి ఒకక్రమబద్ధతిలో ఎక్కడికక్కడ అర్జీల స్వీకరణ జరగాలని, వాటిని వీలైనంత వరకు అక్కడే పరిష్కరింప చేయాలని మంత్రి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇప్పటికే అనేకసార్లు ప్రజా దర్బారు పేరుతో తాము ప్రజల నుంచి వినతులు స్వీకరించామన్నారు. ఇదినిరంతరము కొనసాగే ఓ ప్రక్రియ కాగా... తాజాగా ఒక మార్పు చేశారన్నారు. ప్రతినియోజకవర్గానికి "విజన్‌యాక్షన్ యూనిట్"గా మార్పు చేశారన్నారు. ఎమ్మెల్యే చైర్మన్ గా, స్పెషలాఫీసర్ కన్వీనర్ గా మరో ఐదు మంది సిబ్బందితో కలిపి పనిచేయ డం జరుగుతుందన్నారు. విజన్ 2047 అమలకు ఈ యూనిట్ నియోజకవర్గంలో పనిచేస్తుందని తెలియజేశారు. కుటుంబ ఆర్థిక ప్రమాణాల పెంపు, నియోజకవర్గంలో ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించడం, ప్రజా సౌకర్యాలను మెరుగు పరచడంపై దృష్టి పెడుతుందన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టం (పిజిఎస్) ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఇదివరలో ముఖ్యమంత్రి, ఉన్నతాధికార్ల పర్యవేక్షణ వరకు ఉండేదన్నారు. తాజాగా ఎమ్మెల్యేల పరిశీలనకు కూడా అవకాశం కల్పించారన్నారు. ఎమ్మెల్యేకి అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపిన తర్వాత... సంబంధిత ఫిర్యాదు ఎన్ని రోజుల్లో పరిష్కారమయ్యింది? చేయకపోతే అందుకు కారణాలు ఏమిటన్న విషయాన్ని ఉన్నతాధికారులు పరిశీలిస్తారన్నారు. తదుపరి వీటిపై సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రజలిచ్చిన అర్జీలకు సంబంధించిన సమాచారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు కూడా చేరవేయడం జరుగుతుందన్నారు. ఆర్థిక వ్యవహారాలతో సంబంధం లేనివి, కాస్త మనసు పెడితే అధికారులు చేయగలిగినవి పరిష్కారమయ్యేం దుకు అవకాశాలుఉంటాయనీ వివరించారు. న్యా యస్థాలలో నడుస్తున్నవి, కుటుంబ వివాదాల్లో ఏళ్ల తరబడి నానుతున్న భూమి, ఇతరాత్ర దీర్ఘకా లిక సమస్యలను ఇప్పటికిప్పుడు పరిష్కరించడం కష్టమవుతుందన్నారు. భూముల రీసర్వేజరిగిన గ్రామాల్లో అనేకకొత్త సమస్యలు వచ్చి ఉంటాయన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని డిహీరేహాల్ మండలం, మలపనగుడి గ్రామానికి చెందిన కొందరురైతుల భూసర్వేనెంబర్లు అటవీ భూముల జాబితాలోచేర్చారని ఉదాహరించారు. ఉన్నతాధికారుల దృష్టికి ఇదివరకే ఈ సమస్య తీసుకెళ్లి పరిష్కార మార్గాన్ని పరిశీలించడం జరుగుతోందని తెలియజేశారు. ఇలాంటి ఉమ్మడి సమస్యలు ఉన్న వాటిని ఇకపై అత్యంత ప్రాధాన్యత కింద గుర్తించి పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, బండి చిన్న, పోరాళ్ల పురుషోత్తం, మండల కన్వీనర్లు కాదలూరు మోహన్ రెడ్డి, కురుబ హనుమంతు, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

బిందు సేద్య పరికరాలు పరిశీలించిన అధికారులు

బిందు సేద్య పరికరాలను పరిశీలిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, నవంబర్ 7 ప్రభాతవార్త

బిందు సేద్య పరికరాలు ప్రభుత్వం ద్వారా అందించిన రైతుల పొలాలను ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథరెడ్డి, ఎంఏఏ ఓ.మల్లేష్ ర్యాండమ్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా బెలుగుప్ప మండలం కోనంపల్లి రామసాగరం దుద్దేకుంట, జీడిపల్లి గ్రామాలు సందర్శించడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వం అందించే రాయితీ వివరములు, జిఎస్టి వివరములు రైతులకు తెలియజేశారు. ఇందులో భాగంగా జీడిపల్లి గ్రామ జి.పుష్పావతి పొలంలో డ్రిప్పు పరికరములు ఏ విధంగా వాడుకోవాలి, డ్రిప్పు ద్వారా పర్టిగేషన్ ఏ విధంగా అందించాలో రైతులకు స్కిప్పర్ కంపెనీ ఆధ్వర్యంలో జీడిపల్లి గ్రామ రైతులకు తెలియజేశారు.

ప్రభుత్వం అందించే రాయితీ వివరములు : ఒక రైతు పది ఎకరాల వరకు భూమి కలిగిఉంటే ఆ రైతుకు 90 సబ్సిడీ వర్తిస్తుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఐదు ఎకరముల వరకు భూమి కలిగి ఉంటే వారికి 100 సబ్సిడీ వర్తిస్తుంది అని ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి రైతులకు తెలియపరచడం జరిగింది.

క్యాన్సర్ నివారణ పై అవగాహన

రాయదుర్గం నవంబర్ 07ప్రభాతవార్త

క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే అది పూర్తిగా నయం అవుతుందనీ ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు నని వైద్యాధికారి యశ్వంత్ , ఆరోగ్య విద్యాబోదకుడు లక్ష్మీనారాయణ, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ ప్రజలకు అవగాహన కల్పించారు.శుక్రవారం రాయదుర్గం అర్బన్ పరిధి లోని సచివాలయాల్లో ప్రపంచ క్యాన్సర్‌దినోత్సవం అవగాహన సదస్సులనిర్వహించారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహనకల్పించడం, ముందుగానే గుర్తించడం, నివారణ చర్యలు పాటించడం దీని ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ క్యాన్సర్‌నివారణకోసం 18ఏళ్ల పైబడిన పౌరులం దరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తోందని,సద్వినియోగం చేసుకోవాలిని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ఏఎన్ఎం లు స్క్రీనింగ్ కొరకు ఇంటి దగ్గరకు వచ్చినప్పు డు సహకరించి పరీక్షలు చేయించుకోవాలనీ సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పటికీ, ఎలాంటి అపోహలకు పోకుండా, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఈ ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా తగ్గని పుండు వంటి ఏవైనా అనుమానాస్పద లక్షణాలు ఉంటే, వెంటనే వైద్య సలహా తీసుకోవాలని చూసించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, ,మలేరియా హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, సూర్య నారాయణ, ప్రమీల, నాగమణి, వెంకటమ్మ, శైలజ, సునీత, సరోజ సునీత, సుజాత , విజయలక్ష్మి, , మమత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఉపాధి కూలీ ఇకెవైసి చేయించుకోవాలి

మాట్లాడుతున్న ఏపిడి విజయ్‌కుమార్

బెలుగుప్ప, నవంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏపిడి విజయ్‌కుమార్, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఏపిఓ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధికి సంబంధించిన అధికారులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిడి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఉపాధికూలీ ఇకెవైసిని చేయించుకోవాలని, గ్రామంలో ఉండే ఉపాధి కూలీలు 100 రోజులు పని ఏర్పాటు చేయాలని, 2026-27కు సంబంధించిన బడ్జెట్‌పై అవగాహన కల్పించారు. గ్రామాలలో 75 శాతం పనులు ఏర్పాటు చేయాలని ప్రతి ఉపాధికూలీ 100 రోజులు పని కల్పిస్తూ ఉపాధి కూలీకి 300 రూపాయలు కూలీ పడే వరకు పని కల్పించాలని, అందులో భాగంగా గ్రామాల్లో ఈకెవైసి రెండు రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో ఎన్ఆర్‌జిసి పనులు జిల్లాలో పూర్తిగా ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధికి సంబంధించిన అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెసిసి రామకృష్ణ, జెఈ విజయలక్ష్మి, ఈశ్వరమ్మ, నాగేంద్ర, అవినాష్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వందేమాతరం గేయం ఆలాపన..

గుత్తి, నవంబరు 7 ప్రభాతవార్త

గేయమును ఆలపిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో శుక్రవారం వందేమాతరం గేయం 150 పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలపించారు. దేశభక్తిది పెంపొందించే విధంగా గేయంను బంకింగ్ చంద్ర చటర్జీ రచించారని ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ పిళ్ళై పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో హెచ్ఎం సుంకన్న ఆధ్వర్యంలో గేయాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఈ సాయి శంకర్, ఏఈ మధుసూదన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ కార్పోరేషన్ నిధులపై మంత్రి దృష్టికి తీసుకెళ్లిన బేకరీ గంగాధర్

పుట్టపర్తి కల్చరల్, నవంబర్ 7 ప్రభాతవార్త

నారాలోకేష్‌కు స్వాగతం పలికి వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ కార్యక్రమాలలో భాగంగా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని శ్రీ సత్య సాయి విమానాశ్రమంలో ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందించి ఘనస్వాగతం పలికారు. ఉమ్మడి అనంతపురం జిల్లా దళిత సమస్యలపైన, ఎస్సీ కార్పొరేషన్ నిధులపైన మంత్రి నారాలోకేష్ దృష్టి తీసుకెళ్లినట్లు ఆయన తెలియజేశారు.

మండలంలో వందేమాతర గీతాలాపన

రామగిరి, నవంబర్ 7 ప్రభాతవార్త

వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతోపాటు ప్రభుత్వ కార్యాలయాలలో వందేమాతర గీతాలాపన చేపట్టారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో మండల వ్యాప్తంగా వందేమాతర గీతాలాపన అనంతరం వందేమాతరం రచించిన బంకింగ్ చంద్ర చటర్జీ గీతాన్ని రాయడం, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆ గీతం ప్రాముఖ్యత, సమైక్యత కోసం గీతం ఎంతో తోడ్పడిందని అధ్యాపకులు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి వందేమాతర గీతం గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యత ఉందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హిందూపురం టౌన్ నవంబర్ 07 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నేడు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. పట్టణంలోని 11 కెవి లైన్ అత్యవసర మరమ్మతుల కారణంగా శ్రీకంటపురం, దశరథ రామయ్య కాలనీ, డి,బి కాలనీ, మోడల్ కాలనీ, నానెప్ప నగర్, కోటిపి రోడ్, పులమతి రోడ్, ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వినియోగదారుల సహకరించాలని కోరారు.

బోరుబావులకు విద్యుత్ కావలసిన ఎస్‌టి రైతులు దరఖాస్తు చేసుకోండి యంపిడిఓ

బ్రహ్మ సముద్రం నవంబర్ 7 ప్రభాతవార్త

ఎంపీడీవో ఉమాదేవి

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్టి కార్పొరేషన్ వారి ఆదేశాల మేరకు బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని ఎస్టి రైతులు తమకు బోరు బావులకు కావలసిన రైతులు అప్లై చేసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నారు ఈ క్రింది విధంగా కార్పొరేషన్కు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి ఎస్టీ రైతుల కూర.1అర్జీ. 2.50.రూ సంబంధిత ఎ ఈ గారి రిస్ట్రేషన్ చేసిన పి ఆర్.3పాసుపుస్తకం జెరాక్స్.4 రేషన్ కార్డు. ఆదార్ కార్డు.నకలు.5కులము సర్టిఫికెట్.6 బోరుదగ్గర నిలబడి రైతు ఫోటో మొత్తం కలిపి గిరిజన సంక్షేమ అధికారి అనంతపురం వారికి 28 .12.2025. లోపు అందేలా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి ఎస్టీ రైతుల కు తెలియజేశారు.

నారాలోకేశ్ ను కలిసిన సందారాఘవ

కంచిపట్టుచీర, చేనేత మగ్గం నమూనా బహుకర శ్రేణులకు భోజన వసతి ఏర్పాటు

ధర్మవరంటౌన్, నవంబరు 7 ప్రభాతవార్త

మంత్రి నారాలోకేష్‌కు కంచిపట్టుచీర, చేనేత మగ్గం నమూనా బహుకరిస్తున్న దృశ్యం

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ ధర్మవరంకు విచ్చేసిన సందర్భంగా ఆయనను చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సందారాఘవ కలిశారు. ఈ సందర్భంగా నారాలోకేశ్ సంధారాఘవను ఆ ప్యాయంగా పలుకరించి ఒకసారి విజయవాడకు వచ్చి కలవమని చెప్పారు. ఈ సందర్భంగా సంధారాఘవ రూ.25వేలు విలువ చేసే కంచిపట్టుచీర, చేనేత మగ్గం నమూనాను నారాలోకేశ్ కు బహుకరించారు. అదేవిధంగా నారాలోకేశ్ వస్తున్న సందర్భంగా నాలుగు మండలాల నుంచి విచ్చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, అబిమానులకు మొత్తం 1000 మందికి భోజన సౌకర్యం ఏర్పాటుచేశారు. అదేవిధంగా క్రైయిన్ ద్వారా గజమాలతో నారాలోకేశ్ ను సత్కరించారు. ధర్మవరంలో చేనేత సంక్షేమానికి ప్రత్యేకంగా కృషిచేయాలని సంధారాఘవ లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యాశాఖ మంత్రిగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ సాంకేతిక విద్యను ఎంతగానో కృషిచేస్తున్నారని సంధారాఘవ కొనియాడారు. నారాలోకేశ్ ను కలిసిన వారిలో టీడీపీ నాయకులు సంధారవీంద్ర, జింకాపురుషోత్తం, కొత్తపేట ఆది, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ

కనగానపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త

కూడలిలో గేయాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు

వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మామిళ్ళపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరూ కలిసి ర్యాలీగా వెళ్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద అందరికీ వందేమాతరం గేయాన్ని ఆలపించి వినిపించడం జరిగింది. ఎంఈఓ 2 శ్రీదేవి, హైస్కూల్ హెచ్ఎం స్నేహలత, పిడిశివా రెడ్డి, ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేమారెడ్డి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గ్రామప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

మహిళా టీచర్ ను అవమానించిన తీరుపై మండిపడ్డ ఎంపిటిసి

ఇతరత్రా కారణాల వల్ల గైర్హాజరైన మండల అధికారులు అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధులు అసంతృప్తి సర్వసభ్య సమావేశంలో గళం విప్పిన సభ్యులు

స్కూల్ సమస్యలు పై ఎంఈవో ను అడుగుతున్న ఎంపిటిసి

గుమ్మఘట్ట నవంబర్ 7 ప్రభాతవార్త

గుమ్మఘట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని శుక్రవారం ఎంపీపీ భవాని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సమావేశంలో అధికారులు ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలను తదితర అంశాలపై వివరించారు విద్యాశాఖ అధికారి శాఖ పరమైన అంశాలను వివరిస్తూ ప్రభుత్వం పాఠశాలకు అందిస్తున్నటువంటి విధివిధానాలను సభాముఖంగా తెలియజేశారు విద్యాశాఖ అధికారి పై ఎంపిటిసి సభ్యులు ఓబుల కాంతమ్మ ప్రశ్నిస్తూ 75 వీరాపురం తాండా గ్రామంలోని పనిచేస్తున్నటువంటి ఓ మహిళ ఉపాధ్యాయురాల పై జరిగిన అవమానంపై 15 రోజులు అయినా పాఠశాలలో ఉన్నటువంటి అసౌకర్యాలను డీఈఓ దృష్టికి తీసుకుని పోయిన ఏమాత్రం చర్యలు తీసుకోలేదని మండల విద్యాశాఖ అధికారి పై మండిపడ్డారు మహిళ ఉపాధ్యాయురాలు పై జరిగిన అవమానంపై స్పందించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని పోతామని సమావేశంలో హెచ్చరించారు అదేవిధంగా కేపీ దొడ్డిలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రం పిల్లలకు కేంద్రానికి సుమారుగా ఒక కిలోమీటర్ దూరం అవుతుందని దగ్గరలోనే అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని సర్పంచ్ రమేష్ సభా దృష్టికి తీసుకుని వచ్చారు అగ్రికల్చర్, విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, ఆరోగ్యశాఖ, పశువైద్య శాఖ,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో సవరించిన పనులు మరియు బడ్జెట్ వివిధ అంశాలను అధికారులు సభలో తెలియజేశారు సమావేశంలో సర్పంచులు గ్రామాలలో నెలకొన్నటువంటి సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకుని వచ్చారు ఇతరత్రా కారణాలతో విద్యుత్ శాఖ రెవిన్యూ శాఖ అధికారులు గైహాజరయ్యారు అధికారులు సర్పంచులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించిన తెలియజేయకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై సర్పంచులు ఎంపీటీసీలు అసంతృప్తి వ్యక్తం చేశారు గ్రామాల్లో ఏమి జరిగినా సర్పంచులకు ఎంపిటిసిలకు కచ్చితంగా తెలియజేయాలని ఎంపీపీ భవాని సభ ముఖంగా తెలియజేశారు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం గా పనిచేద్దామని మండల అభివృద్ధికి కృషి చేద్దామని ఎంపీడీవో జయరాములు సభాముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని ఎంపీడీవో జయరాములు డాక్టర్ సందేశ్ షాలోం మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గ్రీవెన్స్‌కు ప్రజల నుంచి అనుహ్యస్పంద

ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపండి

ప్రజా గ్రీవెన్స్ ను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి

పుట్టపర్తి టౌన్, నవంబర్ 07 ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.ఎమ్మెల్యే తోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అర్జీలు స్వీకరించారు. ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా ప్రజలు తరలివచ్చారు. రెవిన్యూ ,విద్యుత్ ,నూతన గృహాలు, పింఛన్లు మంజూరు చేయాలని ఎక్కువ మంది విన్నవించుకున్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు ఆదేశించారు. ఒకే సమస్యపై అర్జీదారుడు పదేపదే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుకోవడం మంచిది కాదని ,ఎందుకు పరిష్కారం కాలేదో వాటికి వాస్తవ కారణాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రజా గ్రీవెన్స్ సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి అధికారులతో మాట్లాడి వాటికి పరిష్కార మార్గం చూపారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నెలలో ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెవిన్యూ పరంగా ఎక్కువగా ఆస్తి విషయాల్లో సమస్యలు ఉన్నాయని వీటిని అన్నదమ్ములు కూర్చొని శాంతియుతంగా పరిష్కరించుకుంటే వాటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మండల పార్టీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి

శ్రీ సత్య సాయి జిల్లా నూతన అడిషనల్ ఎస్పీ అంకిత సురాన మహావీర్

పుట్టపర్తి, నవంబర్ 07, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు ముక్క అందిస్తున్న అడిషనల్ ఎస్పీ అంకిత సురానా

శ్రీ సత్య సాయి జిల్లాలో శాంతి భద్రతలు, మహిళలు, చిన్నారుల రక్షణే ప్రథమ కర్తవ్యంగా పనిచేస్తానని జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన మహావీర్ తెలియజేశారు. శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ కార్యాలయం లోని అడిషనల్ ఎస్పీ చాంబర్లో ఆమె బాధ్యతలు స్వీకరించారు. మన్యం జిల్లా పార్వతీపురం సబ్ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహిస్తూ, అడిషనల్ ఎస్పీగా పదోన్నతిపై శ్రీ సత్య సాయి జిల్లాకు బదిలీ అయ్యారు. శుక్రవారం నూతన అడిషనల్ ఎస్పీగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఛాంబర్‌లో వినాయకునికి ప్రత్యేకపూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లాఎస్పీ ఎస్.సతీష్‌కుమార్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పీకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ,పోలీసు సిబ్బంది జిల్లా ప్రజల సహకారంతో జిల్లాలో శాంతిభద్రతలు, మహిళలు, చిన్నారులు రక్షణే ప్రథమ కర్తవంగా పనిచేస్తానన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు ఉన్న ప్రత్యేకతను కాపాడడానికి తప్పక కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ, పారదర్శకమైన పోలీసింగ్ అందిస్తానని పేర్కొన్నారు. సమర్థవంతమైన పోలీసింగ్ అనేది ప్రజల నమ్మకం, సహకారంపై ఆధారపడిఉంటుందని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు , ఏవో సుజాత, సూపరింటెండెంట్ సరస్వతి, మల్లికార్జున సిసి చిరంజీవి, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు, వలి ,మహేష్, రవికుమార్, సిఐలు , ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది మర్యాదపూర్వకంగా అడిషనల్ ఎస్పీని చాంబర్లో కలిసి పూల బొకేలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

క్యాన్సర్‌కు దూరంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

- అవగాహన కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్

ఉరవకొండ, నవంబర్ 7 ప్రభాతవార్త

జాతీయ క్యాన్సర్ అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కాన్సర్‌కు దూరంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జాతీయ కాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ జీవన ప్రమాణాలు మెరుగుపడటం, జీవనశైలిలో మార్పు రావడంవల్ల అసంక్రమిత వ్యాధులైన బీపీ, మధుమేహం, కాన్సర్ లాంటివి పెరుగుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కాన్సర్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని దీనికి పరిష్కారం ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకొని క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు నమలడం, ధూమపానం చేయడం లాంటి వ్యసనాలవల్ల నోటి కాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆడవారిలో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌వల్ల ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. 18 సంవత్సరాలు వయసు పైబడిన వారందరూ అసంక్రమిత వ్యాధుల సర్వేలో పాల్గొని స్క్రీనింగ్ చేయించుకోవాలని తద్వారా క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి తగిన వైద్యం పొంది నయం చేసుకోవడానికి వీలుంటుందన్నారు. అవగాహన అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, ఇంచార్జ్ హెచ్ఎం మహాలక్ష్మి, ఉపాధ్యాయులు నవాజ్, ఈశ్వరయ్య, తేజోవాణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారాలోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

- జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి కల్చరల్, నవంబర్ 7 ప్రభాతవార్త

నారాలోకేష్‌తో మాట్లాడుతున్న సామకోటి ఆదినారాయణ

సత్యసాయి జిల్లా పుట్టపర్తికి విచ్చేసిన ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని సత్యసాయి విమానాశ్రయంలో సత్యసాయి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. శ్రీ భక్త కనకదాసు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కురుబలను గుర్తించి మా కుల దైవం శ్రీ భక్త కనకదాసు జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

ప్రధాన రహదారుల గుంతలు పుడ్చాలని నిరసన

గుంతకల్లు, నవంబర్ 7, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రధాన రహదారులకు పడిన గుంతలను పుడ్చాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే కసాపురం, ధర్మవరం గేట్ తదితర ప్రాంతాల రోడ్లకు గుంతలు పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా రహదారుల గుండా వెళ్లే ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారని పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు షాషా,ప్రవీణ్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి: ఏపీ ఎన్జీవో

మడకశిర టౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త.

డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న ఏపీ ఎన్జీవో నాయకులు

రోళ్ళ ఎంపీడీవో పై దాడి చేసిన మాజీ ఎంపీపీ భర్త విజయ రంగే గౌడ్ ను వెంటనే అరెస్టు చేయాలని ఏపీ ఎన్జీవో సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రాము, ఉపాధ్యక్షులు హరి, డిమాండ్ చేశారు. శుక్రవారం ఉద్యోగ సంఘాలతో ఉద్యోగులతో కలిసి నల్లబ్యాడ్జిలుధరించి నియోజకవర్గ నిరసనతెలియజేశారు. ఐదు మండలాల్లో ర్యాలీనిర్వహించి నిరసన వ్యక్తంచేస్తూ తహసిల్దార్లకు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేస్తే ఎంతటి వారినైనా. ఉపేక్షించేది లేదని మున్ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా కూటమి ప్రభుత్వం ఎంపీడీవో పై దాడి చేసిన వ్యక్తి పై గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాలు జేఏసీ నాయకులు. మినిస్ట్రీయల్ ఉద్యోగ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

జీతం డబ్బుతో బడి పిల్లలకు తరగతి గది నిర్మాణం

బూగాని పల్లిలో అదనపు తరగతి గది ని ప్రారంభించిన ఎంఈఓ గోపాల్



రిబ్బన్ కత్తిరించి ప్ర

సేవా దృక్పదమే మనిషి ఎదుగుదలకు తోడ్పడుతుంది

- విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్

పామిడి,
నవంబర్ 07 ప్రభాతవార్త

సేవా దృక్పదమే మనిషి ఎదుగుదలకు తోడ్పాటును అందిస్తు ందని విజిలె న్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. మండల పరిదిలోని కాళాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్ర వారం డొక్కా సీతమ్మ మద్యాహ్నా బోజన పథకాన్ని విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్ పరిశీలించారు. గత 20 ఏళ్ళుగా డొక్కా సీతమ్మ మద్యా హ్నా బోజన పథకం వంట మనిషిగా విద్యార్థులకు శుచి శుభ్రతతో రుచికరమై న బోజనాన్ని అందిస్తూ అంకితభావంతో తన కర్తవ్యాన్ని నెరవేరుస్తున్న లక్ష్మిదేవమ్మ సేవలు పథకానికే వన్నెతెచ్చాయని తెలిపారు. ప్రభుత్వానికి మంచి గుర్తింపు తెచ్చే విధంగా నిస్వార్థ సేవలను అందించే వారు చాలా అరు దుగా ఉంటారని అందులో లక్ష్మి దేవమ్మ ఒకరని కొనియాడారు. అనంతరం డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్ లక్ష్మిదే వమ్మను ఘనంగా సన్మానించారు. ఈకార్యనరకమంలో పాఠశాల హెచ్ఎం పద్మజ, ఆయా రాజేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

.లక్ష్మిదేవమ్మను సన్మానిస్తున్న డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్

జూటూరు తులసీదాసుకి ఏడవ రెవెన్యూ క్రీడోత్సవాల సందర్భంగా ఘన సన్మానం

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 7 ప్రభాతవార్త

అనంతపురంలోని ఆర్‌డిటి స్టేడియంలో శుక్రవారం ఏడవ రాష్ట్ర స్థాయి రెవె న్యూ క్రీడా, సాంస్కృతిక ఉత్సవాల సందర్భ ంగా వివిధ జిల్లాల క్రీడా జట్లు కవాతు నిర్వహించే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల సమగ్ర సమాచారాన్ని సంక్షి ప్తంగా వ్యాఖ్యనం చేసినందుకు ప్రశంసిస్తూ ..సిసిఎల్ఎ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ విజయలక్ష్మి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్, సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, సంయుక్త కలెక్టర్లు, ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, బొప్పరాజు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా జూటూ రు తులసీదాసుకి ఘన సన్మానం చేశారు.

జూటూరు తులసీదాసుని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజారోగ్యాల పరిరక్షణకు పరిశుభ్రతను పెంపొందించండి - డిపిఓ నాగరాజునాయుడు

పామిడి,
నవంబర్ 07 ప్రభాతవార్త

ప్రజారోగ్యాల పరరిక్షణకు పరిశుభ్రతను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనావుందని డిపిఓ నాగరాజునాయుడు పేర్కొన్నారు. మండల పరిదిలోని దేవరపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం పర్యటించిన డిపిఓ నాగరాజు నాయుడు ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్, వర్మీ కాంపోస్టే తయారీ విధానం, ఇంటింటికి చెత్త సేకరణ, న్యాడాఫ్ తొట్టెల్లోని వెట్ వేస్ట్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన జీవితాలను పొందవచ్చని అందువల్ల ప్రతిఒక్కరూ స్వచ్ఛతకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రజారోగ్యాల పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థ ద్వార ఇంటింటి చెత్త సేకరణకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధనలో మనందరం బాగస్వాములు కావాలని నాగరాజు నాయుడు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమ నాయుడు, కార్యదర్శి మునీంద్ర, క్లాప్, షేడ్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను పరిశీలిస్తున్న డిపిఓ నాగరాజునాయుడు.

సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్ జయలక్ష్మి కి ఘన స్వాగతం

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 7 ప్రభాతవా7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములకు సంబంధించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్ జయలక్ష్మి అనంతపురం విచ్చేశారు. అనంతరం నగరంలోని ఆర్డీటి స్టేడియంలో ఉన్న అతిథి గృహంలో సీసీఎల్ఏ జయలక్ష్మి ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ , శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఉమ్మడి జిల్లాల జాయింట్ కలెక్టర్‌లు శివ్ నారాయణ్ శర్మ, మోర్య భరద్వాజ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

సి సి ఎల్ ఏ స్పెషల్ సిఎస్ జయలక్ష్మి స్వాగతం పలుకుతూ పూల మొక్క ఇచ్చిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

గార్లదిన్నెలో అక్రమ బంకుల తొలగింపుకు నోటీసులు..

గార్లదిన్నెనవంబర్ 07ప్రభాత వార్త: ఎంపిడిఓ కార్యాలయం ముందు అనధికారంగా ఏర్పాటు చేసుకున్న బంకులపై చర్యలు చేపట్టి సంబంధిత యజమానులకు నోటీసులు అందజేశామని ఈఓఆర్డీ దామోదరమ్మ తెలిపారు. శుక్రవారం గార్లదిన్నె ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగ ణం ముందర ఏర్పాటు చేసుకున్న బంకు లను పరిశీలించిన ఆమెతోపాటు గార్లదిన్నె ఇంచార్జి కార్యదర్శి ఖాదర్ వలి ఉన్నారు. ప్రభుత్వ కార్యాలయ పరిసరాలు అడ్డం కుల లేకుండా శుభ్రంగా ఉండాలని, నిర్దేశిత నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

బంకుల యజమానులకు నోటీసులు అందజేస్తున్న దృశ్యం

క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం

- డా.శంకకర్ నాయక్

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల వ్యాప్తంగా 13 సచివాలయాల పరిధిలో హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా తరిమెల పిహెచ్‌సి డా.శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యమన్నారు. సమాజంలో జీవన శైలి మార్పుల వల్ల ప్రభలుతున్న అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్‌లు పెరుగుతున్న స్థాయిలో క్యాన్సర్లు కూడా నమోదు అవుతున్నాయన్నారు. అయితే ఈ క్యాన్సర్‌లు చాలా ఆలస్యంగా గుర్తించడం వల్ల మరణాలు సంభవించడం, చివరి దశలో రేడియేషన్, కిమోథెరఫీ చేయించడం కుటుంబానికి ఆర్థిక భారాన్ని, మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. ఈ పరిస్థితి నుంచి కాపాడుకోవడానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించడానికి ప్రతి గృహంలోలనూ ఎన్‌సిడి 4.0ద్వారా స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తరిమెల వైద్యాధికారి డా.తేజశ్విని, సిహెచ్ఓ గంగాధర్, పిహెచ్ఎన్ గ్రేస్ లలిత, సూపర్‌వైజర్ చంద్రశేఖర్‌రెడ్డి, హెల్త్ ప్రొవైడర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, వారికి సంబంధించిన ఆరోగ్య కేంద్రాల్లో పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా ఆచార్య రాజూరు రామకృష్ణారెడ్డికి అరుదైన గౌరవం

- సీమ బిడ్డకు ఉన్నతమైన పురస్కారం - ఫలించిన ఆచార్య రాజూరు కృషి
- పోటీ వీడని విక్రమార్కునిగా ప్రయత్నాలు

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

పరిశ్రమలో ఓ మారుమూల గ్రామంలో జన్మించి వివిధ విశ్వవిద్యాల యాల్లో పనిచేసి పదవీ వివరణ పొందిన ఆచార్య రాజూరు రామకృష్ణారెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోషిప్ ఆచార్య రావూరికి దక్కడం విశేషం. పదవీ విరమణ తర్వాత కొంతమంది ఏ పని చేయకుండా, ఏ యాపకము పెట్టుకోకుండా జీవితం గడుపుతూ ఉంటారు. అయితే ఆచార్య రామకృష్ణారెడ్డి తీరు వేరు.. సైన్స్ రంగంపై ఉన్న అపారమైన ప్రతిభ, కష్టపడే తత్వము, ఏదో చేయాలని తపన ఉండటం వల్ల సైన్స్ పై పుస్తకాలు రాయడం, అంతర్జాతీయ సెమినార్లకు నివేదికలు పంపడం లాంటి చర్యలను చేస్తుంటాడు... అమెరికాలాంటి వివిధ దేశాల్లోనీ గ్రంథాలయాల్లో ఆచార్య రామకృష్ణారెడ్డి రాసిన పుస్తకాలు ఉన్నాయంటే ఆయన కృషి ఏంటో అర్థం చేసుకోవచ్చు. గతంలో ప్రొఫెసర్ గా పని చేసిన ప్పుడు ఆయనకు ఎన్నో అవార్డులు దక్కాయి. అందులో ఒకటి 2005లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా బెస్ట్ టీచర్ అవార్డుని కూడా అందుకున్నారు. ఈ విధంగా ఎన్నో అవార్డులు అందు కున్న ఆచార్య రావూరికి ప్రస్తుతం రాయల్ సొసైటీ ఆఫ్ ఫెలోషిప్ దక్క+డం విశేషం...

రాయలసీమలోని ఓ మారుమూల కుగ్రామంలో జన్మించి, జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలు చవిచూసి విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా పనిచేశారు ఆచార్య రాజూరు రామకృష్ణారెడ్డి చిన్నతనంలోనే తల్లిదండ్రులు దూరమయ్యారు. జీవితం వడ్డించిన విస్తరికాదు. నిరంతర శ్రమ అనుకున్న తీరాలకు చేరవేస్తుంది. మనిషికి ఏదీ ఉత్తపుణ్యానికి లభించదన్న ప్రాథమిక జీవన మూలాన్ని అనుక్షణం గుర్తు చేసుకుంటూ తన కర్తవ్య సాధనలో ముందుకు సాగాల్సి ఉంటుంది. అప్పుడే అతను పదుగురికి అనుసరణీ యుడ ్వుతాడు. ఇదే దారిలో పయనించారు రెడ్డి గారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవి ద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యుడిగా పనిచేశారు. ఇటీవల ఆచార్య రాజూరు రామకృష్ణారెడ్డిని రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా ప్రకటించింది. రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోషిప్ లో ప్రపంచవ్యాప్తంగా 55 వేల మంది సభ్యులు ఉంటారు. ఇందులో సభ్యత్వం పొందినందుకు ఎంతో గర్వంగా ఉంది అన్నారు ఆయన. ఇది రసాయనిక శాస్త్రంలో అత్యున్నతమైన గౌరవ పురస్కారం. అసాధారణమైన కృషి చేసిన రసాయనిక శాస్త్రవేత్తలకు ఈ ఫెలోషిప్ లభిస్తుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ (ఎఫ్ఆర్ఎస్‌సీ) ఉంది. రసాయన వృత్తిలో ఫెలో హోదాను సాధించడం అనేది విస్తృత సమాజానికి ఒక ప్రొఫెషనల్ కెమిస్ట్‌గా ఉన్నత స్థాయి సాధనను సూచిస్తుంది. ఈ అరుదైన గౌరవం రసాయన శాస్త్ర సంబంధిత పరిశోధనల్లో గణనీయమైన, సరికొత్త, పరిశోధనలతో ఆరంగంలో, తనదైన ముద్రవేస్తారో, వారికి సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగ గౌరవిస్తారు. 1841 లో స్థాపించబడిన ఈ సంస్థలో కెమిస్ట్రీ సహా చరులుగా ముందువరుసలో ఐసాక్ న్యూటన్, చార్లెస్ డార్విన్, ఆల్బర్ట్ ఐంస్టీన్, సి.వి.రామన్, సుబ్రహ్మణ్య చంద్రశేఖర్, స్టీఫెన్ హాకింగ్ లాంటి వారున్నారు. వీరి వరుసలో రాజూరుకు స్థానం లభించడం ఎంతో సంతోషమన్నారు. ఆచార్యరెడ్డి, సైద్ధాంతిక, భౌతిక, పర్యావరణ శాస్త్రాల్లో పరిశో ధనచేశారు. అతిసు లభమైన సైద్ధాంతిక పద్ధ తులను ముఖ్యంగా రసాయన శాస్త్ర సంబంధిత క్వాంటం సిద్ధాంత పరమైన రసాయన భంధనాల్ని, భౌతిక రసాయనక పదార్థ ధర్మాల పైన అధ్యనం చేశారు. దుర్భిక్ష, వెనుకబడిన, కరువు ప్రాంతమైన, అనంతపురం పర్యా వరణ క్షేత్రం అంశంగా కూడా పరిశోధన చేశారు. ఈ రంగాలలో ఆచార్యరెడ్డి గారు 244 పరిశోధనా ప్రతు ల్ని, గూగుల్ సైటే షన్స్ 6439, ఐ10 ఇండెక్స్ 125, హెచ్.ఇండెక్స్ 45 ను పొందారు. స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం రూపొందించిన వరల్డ్ టాప్-2 శాస్త్రవేత్తల పట్టికలో ఆచార్య రెడ్డి గారి పేరును ప్రస్తావించడం జరిగింది. ఈయన పరిశోధనలకు ఇస్రో, యూజీసీ, డిపార్ట్మె ంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు కోట్ల ఆర్థిక సాయం అందించారు. ఈయన పర్యవేక్షణలో 21 మంది డాక్టరేట్లు పొందారు. బెస్ట్ టీచర్, బెస్ట్ సైంటిస్ట్, యూజీసీ ఏమిరేట్స్ ఆచార్యుడుగా, బిఎస్సార్ ఫాకల్టీ ఫెలో, మ్యా న్ ఆఫ్ ది ఇయర్‌అవార్డులు కూడా పొందారు. గతంలో ఈయనకు ఎప్ఎన్ ఈఎస్ఎ, ఇండియా వారు కూడా ఇచ్చారు. విదేశాల్లో ఈయన పుస్తకాలు ప్రచురింపబడ్డాయి. పాపులర్ సైన్స్ రచయితగా కూడా ఈయనకు పేరుంది. ఎక్కువ ప్రయత్నం చేసేవాడు, ఎక్కువ ఫలితం పొందుతాడు అని నమ్మే వ్యక్తి ఈయన చెప్పవచ్చు. రాయలసీమ బిడ్డ అయిన రావూరు రామకృష్ణారెడ్డి తన సతీమణితో కలిసి ప్రసుతం అనంతపురం నగరంలో నివాసం ఉంటు న్నారు. రామకృష్ణారెడ్డికి ఇద్దరు సంతానం. కొడుకు, కూతురు ఉద్యోగరీత్యా అమెరికాలో ఉంటున్నారు.

రామకృష్ణారెడ్డి (ఫైల్‌ఫోటో)

2005 లో బెస్ట్ టీచర్ అవార్డును అప్పుడే ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతులు మీదుగా అందుకుంటున్న ఆచార్యులు రామకృష్ణారెడ్డి

డా.కత్తి పద్మారావుకి విమలా స్మారక సాహిత్యజీవిత సాఫల్య పురస్కారం-2025

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

ఈ సంవత్సర జ్యూరీ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయం ప్రకారం దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు, శతాధిక గ్రంథకర్త, మహాపన్యాసకుడు, శతధానిబద్ధ అంబేద్కర్ దృక్పథానువర్తి, సంస్క ృతాంధ్ర భాషా విపశ్చిద్దంతి డా.కత్తి పద్మారావుకి మా "విమలా స్మారక సాహిత్యజీవిత సాఫల్య పురస్కారం -2025" ను అందజేసి సగౌరవంగా సత్కరించాలని సంస్థ నిర్ణయం తీసుకున్నట్లు శాంతి నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం తెలియజేస్తూ.. మీ అందరికీ ప్రీతిపాత్రమవుతూ, మీ అందరిచేత సమాదరింప బడుతూ, మన రెండు తెలుగు రాష్ట్రాలలో సముచిత గౌరవస్థానాన్ని పొందిన "విమలాశాంతి సాహిత్య సాంస్క ృతిక సేవాసమితి" నిరంతరా యంగా యథాశక్తి సాహిత్య సేవాకార్యక్రమాలు కొనసాగిస్తోందన్నారు. ఈ సేవా పరంపరలో భాగంగా ఈ సంవత్సరం సాహిత్య జీవిత సాఫల్య పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించబోతో ందన్నారు. ఈ సాహిత్య పురస్కార ప్రదాన సభకు, సుప్రసిద్ధ సాహిత్యవేత్త, గొప్ప అంబేద్క రిస్టు, తెలంగాణా సాంస్క్ృతికోద్యమ నేత, బహుముఖ ప్రజ్ఞా ధురీణుడు డా. ఘం టాచక్రప ణి ముఖ్య అతిథిగా గొప్ప సాహిత్య శేముషీసంపన్నుడు, మహావక్త, దళిత బహుజన తాత్విక వైదుష్య శేఖరుడు, డా.కోయి కోటేశ్వర రావు ప్రధాన వక్తగా వ్యవహరిం చనున్నట్లు తెలి పారు. సభా కార్యక్రమ వివరాలకు చెందిన ఆహ్వాన పత్రికను ఈ అభ్యర్థన తెలుపుతున్నట్లు తెలి పారు. కావున మహాశయు లారా, నా ఆహ్వానాన్ని మన్నించి సభకు పెద్ద సంఖ్యలో విచ్చేసి సభను జయప్రదం చేయాలని అభ్యర్థిస్తు న్నట్లు తెలిపారు.

విమలా స్మారక సాహిత్యజీవిత సాఫల్య పురస్కారం

538వ శ్రీ భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు

- శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణకు తరలిరావండి
- నియోజకవర్గం కురువ సంఘ అధ్యక్షుడు బిల్లే నరేంద్ర

రాప్తాడు, నవంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక బ్రహ్మంగారి గుడిలో రాప్తాడు నియోజకవర్గ కురువ సంఘం అధ్యక్షుడు బిల్లే నరేంద్ర, మండల కురుబ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కురువల ఆరాధ్య ఆధ్యాత్మిక గురువు శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి ఉత్సవాలు, శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరారు, అదే విధంగా భక్త కనకదాసు ఒక సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా తన రచనలు, కీర్తనల ద్వారా సమాజంలో నెలకొన్న అసమానతలు, కుల వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఆయన జయంతిని ఏపీ ప్రభు త్వం ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు శనివారం వేడు కలను నిర్వహించనుందన్నారు.

కళ్యాణదుర్గంలో జరగనున్న ఈ వేడుకలలో మంత్రి నారా లోకేష్ పాల్గొంటారన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన భక్త కనకదాసు విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. గతేడాది కూడా అనంత పురంలో భక్త కనకదాసు రాష్ట్ర స్థాయి జయంతిని ప్రభుత్వం నిర్వహించింది. ఈ ఏడాది కూడా కళ్యాణదుర్గంతో పాటు వివిధ జిల్లాల్లో వేడుకలను నిర్వహించనుంది అని తెలిపారు, ప్రతి ఒక్క కురవలు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కురబ సంఘం నాయకులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట, బిల్లే గంగాధర, మురళి, కన్వీనర్ కొండప్ప, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిల్లే నరేంద్ర

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురంలో ఘనంగా 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవములు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి... 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్క ృతిక ఉత్సవములను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో నిర్వహించాలనే ఉద్దేశ్యంతో రాయలసీమలోని అనంతపురం జిల్లాలో ఈ క్రీడలను నిర్వహించామన్నారు. అనంతరం క్రీడలకు సంబంధించిన క్రీడా జ్యోతిని సీసీఎల్ఏ స్పెషల్ సిఎస్ వెలిగించారు. క్రీడలకు సంబంధించి కంటింజెంట్ కెప్టెన్లతో ప్రమాణం చేయించారు. తదనంతరం క్రీడలను సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్ ప్రారంభించారు. మార్చ్ ఫస్ట్ లో కాకినాడ జిల్లా 1వ బహుమతి, 2వ బహుమతి అనంతపురం జిల్లా, 3వ బహుమతి ఈస్ట్ గోదావరి జిల్లా, 4వ స్థానం నంద్యాల జిల్లా కైవసం చేసుకోగా, వారికి సీసీఎల్ఏ స్పెషల్ సిఎస్ చేతులమీదుగా చిరు సత్కారం చేశారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్ ని, ఉమ్మడి జిల్లాల జాయింట్ కలెక్టర్లని, అసిస్టెంట్ కలెక్టర్ ని, ఉమ్మడి జిల్లాల డిఆర్ఓలని, ఆర్డీఓలను, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్ ఘనంగా సత్కరించారు. సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్ ని జిల్లా కలెక్టర్, అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు, తదితరులు సత్కరించారు. అనంతరం క్రీడాపోటీలను ప్రారంభించారు.ఆర్డీటీ క్రికెట్ స్టేడియంలో రెవెన్యూ క్రికెట్ క్రీడాకారులతో కలిసి సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్, జిల్లా కలెక్టర్, జెసి, అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్, కలెక్టర్, జెసి, అసిస్టెంట్ కలెక్టర్ క్రికెట్ ఆటలో పాల్గొని బౌలింగ్, బ్యాటింగ్ చేశారు.

అనంతరం వ్ఆర్డీటి ప్రాంగణంలో జిమ్నాస్టియంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటుతో రక్తదానం చేయగా, సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్, జిల్లా కలెక్టర్, జెసి, అసిస్టెంట్ కలెక్టర్, ఏపీ రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు, తదితరులతో కలసి రక్తదాతలకు పండ్లు, జ్యూస్ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఆర్డీఓలు కేశవ నాయుడు, ఆనంద్ కుమార్, ఏబీవీఎస్పి శ్రీనివాస్, సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, మల్లికార్జున రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జున, రమేష్ రెడ్డి, తిప్పేనాయక్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ త్రినాథరావు, వైస్ ప్రెసిడెంట్లు శ్రీనివాస్, జీవన్ చంద్రశేఖర్, శ్రీరామమూర్తి, శ్రీనివాసమూర్తి, పెంచలరెడ్డి, జాహ్నవి, బంగారురాజు, సోమశేఖర్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, సెక్రటరీలు, ఏపీ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ విశ్వేశ్వర నాయుడు, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రవీంద్రరెడ్డి, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లాల అధ్యక్షులు, జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ సంజీవరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, సత్యసాయి ఏపీఆర్ఎస్ఓ ప్రెసిడెంట్ మధునాయక్, మీడియా ఇంచార్జి మునివేలు, డిఎస్డీఓ మంజుల, 26 జిల్లాల రెవెన్యూ ఉద్యోగులు, ఉమ్మడి జిల్లాల ఆర్డీఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల ట్రాన్స్‌కో ఏఈగా సుదర్శన్‌రెడ్డి

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

శింగనమల మండల విద్యుత్ శాఖ ట్రాన్స్‌కో ఏఈగా సుదర్శన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో పుట్లూరు మండలంలో ఏఈగా పని చేస్తూ బదిలీలో భాగంగా శింగనమల ట్రాన్స్‌కో ఏఈగా వచ్చారు. ఈయనకు ఇన్‌చార్జ్ ఏఈ విజయ్‌కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన ఏఈ సుదర్శన్‌రెడ్డి కి పూల బొకెను అందిస్తున్న ఏఈ విజయ్‌కుమార్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

నేడు శింగనమల మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడి ఇ.రఘు తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ శింగనమల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి మరమ్మత్తు చేస్తున్న సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

దండు హరీష్‌ను పరామర్శించిన టిడిపి నేతలు

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద మట్ల గొంది గ్రామానికి చెందిన జనసేన పార్టీ ఉపాధ్యక్షులు దండు హరీష్‌పై ఉదయం జరిగిన వ్యక్తిగత గొడవలో తీవ్రంగా గాయపడిజిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకుని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచనల మేరకు శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి నాయ కులు అనిల్ యాదవ్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నారాయణస్వామి, చిన్న ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

దండు హరీష్‌ను పరామర్శిస్తున్న శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు

ఇరు వరాల ఘర్షణ..జనసేన యూత్ నాయకుడికి గాయాలు

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద మట్ల గొంది గ్రామానికి చెందిన జనసేన పార్టీ యూత్ నాయకుడు దండు హరీష్‌పై, అదే గ్రామానికి చెందిన కొందర

ధర్మవరంలో మంత్రి నారాలోకేశ్ కు ఘనస్వాగతం

ధర్మవరంటౌన్, నవంబరు 7 ప్రభాతవార్త

ధర్మవరంలో విద్యాశాఖ, ఐటీశాఖ మంత్రి నారాలోకేశ్ కు టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. కల్యాణదుర్గంలో శని వారం జరగనున్న కనకదాసు మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్తూ శుక్రవారం సాయంత్రం ధర్మవరంకు నారాలోకేశ్ చేరుకున్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వేలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు కాలేజ్సర్కిల్కు చేరుకున్నారు. పుట్టపర్తి నుంచి నారాలోకేశ్ ప్రత్యేక కాన్వాజ్లో ధర్మవరంకు చేరుకోవడంతో టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున చేరుకుని ప్రొక్లైన్ల తోగజమాలలతో సత్కరించారు. నారాలోకేశ్ను చూడటానికి ప్రజలు మిద్దెలు, భవనాలపై ఎక్కారు. వారిని చూసిన లోకేశ్ అభివాదాలు చేశారు. అదేవిధం గా టీడీపీ నాయకులు నారాలోకేశ్ కు చేనేత మగ్గం నమూనాను అందజే శారు. టీడీపీనాయకులు ఏపీ చేనేత కార్మికసంఘం నాయకులు పలువురు నారాలోకేశ్కు వినతిపత్రాలు అందజేశారు. ఒక్కసారిగా నారాలోకేశ్ కు జై అంటూ చంద్రబాబు జై అంటూ నినాదాలు చేశారు. నారాలోకేశ్ ను సెల్ ఫోన్లో పోటోలు తీసేందుకు ఎగపడ్డారు. అంతకు మునుపు నారాలోకేశ్ రాక కోసం మద్యాహ్నం 2గంటల నుండి నియోజకవర్గంలోని టీడీపీనాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావడంతో "కాలేజ్ సర్కిల్ పసుపు మయంగా మారింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతంకాట మయ్య, చింతలపల్లిమహేశ్ చౌదరి, పరిశేసుధాకర్, పణికుమార్, సందా రాఘవ, నాగూర్ హుస్సేన్, భీమనేని ప్రసాద్ నాయుడు, పురుషోత్తంగౌడ్, మాధవరెడ్డి, చింతపులుసుపెద్దన్న,

విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీనాయకులు, కార్యకర్తలు

చేనేత మగ్గం నమూనాను నారా లోకేశ్ కు అందజేస్తున్న టీడీపీ శ్రేణులు

రాళ్లపల్లిషరీఫ్, జింకాపురుషోత్తం, కొత్తపేట ఆది అంబటిసనత్, వంట రమేష్, రాంపురంశీన, గంగాంపురవి, ధనుంజయ నాయుడు చట్టాలక్ష్మీనారాయణ, గరుగు వెంగప్ప, ఇర్షాద్, బీరే శ్రీనివా సులు, బొట్టుకిష్ట, జింకలరాజన్న, పూజ మొబైల్ సాయి వీరప్ప, లింగప్ప,అడ్ల మహేష్, కరెంటు ఆది, పల్లెంక్రిష్ణ, అస్లాం, చీమలరామాంజి, చిగిచెర్ల రాఘవరెడ్డి, చికెన్ రాము, అనిల్,టైలర్ గోపాల్, చీమలసూరి,క్లస్టర్ రామాంజి, చీమలరామాంజి, సలీంభాష, రావులచెరువు కుళ్లాయప్ప, చిలకల ఫక్రుద్దీన్, మాబుసాబ్, గిరక నాగేంద్ర, చెలిమిశివరాం, రామకృష్ణ,మేకల లోకేష్, వెంకటనారాయణ, హేమరాజు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని అంతస్తుపై అధికారుల కొరడా..!

ః ఆరు నెలలు దాటినా అధికారుల మీనమేషాలు - పుల్లయ్య ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

యాడికి(తాడిపత్రి), నవంబరు7, ప్రభాతవార్తః యాడికి మేజర్ పంచాయతీలో విలువైన కోన రోడ్డులో నిర్మిస్తున్న అనుమతిలేని వాణిజ్య భవన సముదాయంపై పంచాయతీ అధికారులు ఎట్టకేలకు శుక్రవారం కొరడా ఝుళిపించారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారుల కళ్లెదుటే రూ. 18 లక్షలకు పైగా విలువైన 48 చ.గ. స్థలం ఆక్రమణకు గురైందని, గృహ నిర్మాణానికి అనుమతి తీసుకొని వాణిజ్య భవన సముదాయం నిర్మిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ఎమ్మార్పీఎస్ పుల్లయ్య అటు పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులకు, ఇటు రెవెన్యూ శాఖ ఉన్న తాధికారులకు ఫిర్యాదుల ద్వారా పోరాటం చేయడంతో అధికారులు తప్పని సరి పరిస్థితిలో చర్యలు తీసు కోవాల్సి వచ్చింది. ఈ భవన నిర్మాణ ప్రారంభం నుంచి క్రీడాకా రులు, పూర్వ క్రీడాకారులు, జనసేన యువకులు తదితరు ల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. సర్వేలు, సమ స్యలతోనే ముం దకు సాగుతున్న ఈ భవన నిర్మాణం చాలా వివాదాస్ప దంగా మారింది. కోనరోడ్డు కూడలికి పక్కనే ఉన్న సర్వే నం.513-బిలో కొమ్మ గుణదీప్‌రెడ్డి, కొమ్మ కార్తీక్‌రెడ్డి, కొమ్మ సాయి కీర్తి, కొమ్మ తేజ్‌దీప్‌రెడ్డి అను వ్యక్తులు చేపడుతున్న భవన నిర్మాణంలో స్థల ఆక్రమణలు, అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పుల్లయ్య ఆధారాలతో సహా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనిపోవడం జరిగింది. ఈ సందర్భంలో రాజకీయ జోక్యం చోటు చేసుకోవడం, ఈ అక్రమ, అనుమతి లేని భవన నిర్మాణానికి అనుకూలంగా ఓ వర్గం, వ్యతిరేకంగా మరో వర్గం ఏర్పడి ఈ భవన నిర్మాణాన్ని రచ్చకీడ్చా యి. మధ్యలో చేతివాటం ప్రదర్శించిన కొందరు అధికారులు కూడా తమ ఆదిపత్యానికి 'గండి' కొడుతున్నారనే కసితో వ్యతిరేక వర్గంపైకి అనుకూల వర్గాన్ని రెచ్చగొట్టి పంపడం కూడా అప్పట్లో తీవ్ర చర్చనీయాశంగా మారింది. పరస్పరం కేసులు నమోదు చేసుకునేంత వరకు వెళ్లడంతో తమ ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చిన ఈ సంఘటనపై వ్యతిరేక వర్గం అలుపెరగని పోరాటమే

భవనాన్ని పరిశీలిస్తున్న పంచాయతీ అధికారులు, సిబ్బంది

అక్రమ నిర్మాణమంటూ జప్తు చేస్తున్న పంచాయతీ అధికారులు

చేసింది. ఈ అనుమతిలేని అంతస్తు నిర్మాణం, స్థల ఆక్రమణకు సంబ ంధించిన అన్ని ఆధారాలను, క్షేత్రస్థాయి అధికారుల అలసత్వాన్ని ఎమ్మార్పీ ఎస్ పుల్లయ్య తరచూ ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకొని పోవడంతో వారు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కింది స్థాయి సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి నుంచి డీపీవో దాకా, వీఆర్వో నుంచి కలెక్టర్ దాకా ఫిర్యాదుల పరంపర కొనసాగించి అనుమతిలేని ఈ భవన నిర్మాణాన్ని జప్తు చేసేంత వరకు పుల్లయ్య తన పోరాటాన్ని కొనసాగించడం కొసమెరపు.అన్ని అంశా లను పరిగణన లోనికి తీసుకున్న పంచాయతీ అధికారులు భవననిర్మాణాన్ని జప్తు చేయడానికే పూనుకున్నారు. ప్రస్తుత పంచాయతీ ఇన్‌ఛార్జి ఈవో, డిప్యూటీ ఎంపీడీవో అయిన శశికళ తన సిబ్బందితో వచ్చి భవన సముదా యంలో ఉన్న గదులనన్నింటినీ జప్తు చేయించారు. ఆరు నెలల పాటు మీనమేషాలు లెక్కపెట్టిన అధికారులు ఫిర్యాదుదారుని చొరవతో కదలాల్సి వచ్చింది. ఉన్నతాధికారుల నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఈ వాణిజ్య భవనంలోని గదులను వినియోగించడానికి వీలు లేదని పంచాయతీ అధికారులు తెలిపారు.

అంతా నా ఇష్టం...అడిగేదెవరు...?

పంచాయతీల అకౌంట్లకు తన మెయిల్ ఐడి అనుసంధానం...! సర్పంచ్‌లతో పనిలేకుండా సిబ్బందితో నిధులు డ్రాచేయించిన అధికారి...! మండల వ్యాప్తంగా పక్కదారి పట్టిన పంచాయతీల నిధులు...!

చెన్నేకొత్తపల్లి (ధర్మవరం)నవంబర్ 7 (ప్రభాతవార్త)

గ్రామీణాభివృద్ధిలో (ఈ ఓ ఆర్డీ) విస్తరణ అధికారి అంటే మండల స్థాయిలో వివిధ పథకాలు మరియు పరిపాలనా అమలు చేయడం ఆయ న బాధ్యత. గ్రామ పంచాయతీలను పర్యవేక్షించడం, పంచాయితీ ఖాతాల నిర్వహణను పరిశీలించి, పంచాయతీలలో నీటి సరఫరా, కుటుంబ సంక్షేమం వంటి అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ ఈ ఓ ఆర్డీ విధుల్లో భాగం. ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తూ పంచాయతీ అధికారులకు మార్గదర్శకంగా ఉండాలి. అయితే గ్రామ పంచాయ తీలలో చదువు రాని, అవగాహనా లేని ప్రజాప్రతినిధులు ఎంపిక కావడం పంచాయతీలలో పంచాయతీ అకౌంట్ల నిర్వ హణ, పంచాయ తీలోని నిధుల వినియోగం పై అవగాహన వారికి లేకపోవడంతో పంచాయతీ సెక్రటరీలు ఈ మండల స్థాయి విస్తరణ అధికారి (ఈ ఓ ఆర్డి) కలిసి పంచాయతీల అకౌంట్లో నిర్వహణ తమ చేతుల్లోకి తీసుకుని అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ధర్మవరం రెవిన్యూ డివిజన్ లోని చెన్నేకొత్తపల్లి మండలంలో పనిచేస్తున్న ఎంపీడీఓ స్థాయి అధికారి బదిలీ పై వెళ్లడంతో ఇటీవల కాలం వరకు ఇంచార్జి ఎంపీడీఓ గా బాధ్యతలు నిర్వహించిన (ఈ ఓ ఆర్డీ) మండల విస్తరణ అధికారి మండలంలో దాదాపు 15 పంచాయతీల అకౌంట్ల నిర్వహణ గ్రామ సర్పంచ్ మొబైల్ నెంబర్ లేదా మెయిల్ ఐడి ద్వారా నిర్వహించాల్సి ఉండగా ప్రతి పంచాయతీ అకౌంటుకు తన మెయిల్ ఐడి అనుసంధానం చేసుకొని నగదు డ్రా కు సంబందించిన ఓటీపీలు, నిధుల వినియోగం పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకొని భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా మండలంలో దాదాపు అన్ని పంచాయతీలకు వైసిపి సానుభూతిపరులే సర్పంచులు కావడంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చొరవతో కేంద్రం విడుదల చేసిన నిధులను నేరుగా పంచాయతీల అకౌంటుకు పంపడంతో ఇలాంటి అవినీతి అధికారుల ఆగడాలకు అవకాశంగా మారిపోయింది. వైసిపి సానుభూతిపరులుగా ఉన్న సర్పంచులు ఈ నిధుల వినియోగం కోసం సహకరించరు అనే సాకు చెబుతూ పంచాయతీల అకౌంట్లకు ఈఓఆర్‌డి మెయిల్ ఐడి అనుసంధానంచేసి నిధుల డ్రా కు సంబంధించిన ఓటీపీలు అన్ని యు ఆర్ డి మెయిల్ ఐడి ద్వారా నిర్వహించుకుని భారీగా నిధులు మాయం చేసినట్టు తెలుస్తోంది.

ఈతతంగంలో సర్పంచుల సంతకాలను ఫోర్జరీ చేసినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. తాజాగా మండలంలో మేజర్ పంచాయతీలలో ఒకటైన మేడాపురం పంచాయతీ సర్పంచ్ రామాంజినేయులు తనసంతకాలు ఫోర్జరీ చేసి దాదాపు 15 లక్షల నుండి 20 లక్షల నిధులు ఈ విధంగానే పంచాయతీ సెక్రెటరీ, ఈఓఆర్డీ కలిసి డ్రాచేసి అవినీతికి పాల్పడ్డారని సర్పంచ్ రామాంజనేయులు జిల్లా కలెక్టర్ కార్యాల యంలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసినట్టు తెలిపాడు. తనకు అవగాహన లేకపోవడంతో తన సంతకాలను

.కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్ రామాంజనేయులు.(ఫైల్ ఫోటో)

PGRS - Collectorate
Monday
Sri Satya Sai

Grievance No SSTS20251027554	అర్జీ సమర్పించిన తేదీ	27-10-2025	
అర్జీ వివరాలు	Panchayati Raj-->Gp Administration->Complaint Against Misappropriation Of Funds		
పేరు	CHINNA KKULAPPA GARI RAMANJINEYULU	ఫోను	9014144664
తాలూకా	Sri Satya Sai	మండలము	Ck Palli
సచివాలయము	MEDAPURAM1-(R), 11290053	ప్రస్తుత చిరునామా	6/120, sc conlov, MEDAPURAM1-(R), 11290053, Ck Palli, Sri Satya Sai
పరిష్కరించు అధికారి	Division Leval Panchayat Officer-Dharmavaram		
గడువు	30 Day(s)	పరిష్కరించు గడువు తేది	26-11-2025
ఎస్కలేషన్ అథారిటీ	అదనపు జి.డి.-5, తాలూకా కలెక్టర్ వారి కార్యాలయం, శ్రీ సత్య సాయి		

గమనిక: మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు మీకు చేసిన Grievance No చెప్పగలరు.

సర్పంచ్ అకౌంట్ కు ఈఓఆర్‌డి మెయిల్ ఐడి అనుసంధానం చేసిన దృశ్యం

ఫోర్జరీ చేయడమే కాకుండా పంచాయతీ ఎకౌంటుకు సంబంధించిన మెయిల్ ఐడి సర్పంచ్ మెయిల్ ఐడి కాకుండా ఈ ఓ ఆర్డి మెయిల్ ఐడి అనుసంధానం చేసుకొని భారీగా నిధులు గోల్ మాల్ చేశారని ఆరోపించారు. తన సంతకాలను సైతం వారే చేసుకుని ఫోర్జరీకి పాల్పడ్డారని ఈ తథంగంపై విచారణ జరిపించాలని నూతన కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు. మండల వ్యాప్తంగా దాదాపు 15 పంచాయతీల సర్పంచులకు నిరక్షరాస్యత వారికి చదువు రాక పోవడం, అవగాహన లేకపోవడంతో ఈ మండల విస్తరణ అధికారి(ఈ ఓ ఆర్డీ) పంచాయితీ సెక్రటరీలతో కలిసి ఈ అవినీతి అక్రమాలకు తెర లేపినట్టు తెలుస్తోంది. మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు వైసిపి సానుభూతిపరులు రావడంతో అవినీతి అధికారికి కలసి వచ్చిందని గ్రామస్థాయి పార్టీల లీడర్లకు సర్పంచ్ లు అభివృద్ధికి సహకరించడం లేదని కుంటి సాకులు చెబుతూ ఈ ఓ ఆర్ డి మెయిల్ ఐడి ద్వారా నిధులు డ్రా కు సంబంధించిన ఓటీపీలు ఏర్పాటు చేసుకుని భారీగా నిధులు దారి మళ్లించినట్టు తెలుస్తోంది. మండల వ్యాప్తంగా ఉన్న సర్పంచులు ప్రస్తుతం ఈ అవినీతి గారిపై గరం గరం గా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతానికి మేడాపురం పంచాయతీకి సంబంధించిన సర్పంచ్ మాత్రం తమ పంచాయతీలో తన ప్రమేయం లేకుండా భారీగా నిధులు డ్రా చేసి అవినీతికి పాల్పడ్డారని అంతే కాకుండా తన సంతకాలను వారే చేసుకుని ఫోర్జరీకి పాల్పడ్డారని జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఈవో ఆర్ డి యధావిధిగా తిరిగి సర్పంచ్ మెయిల్ ఐడి అనుసంధానం చేసేందుకు ఆపసోపాలు పడుతున్నట్టు సర్పంచ్ తెలిపాడు జిల్లా పంచాయతీ అధికారులు చెన్నేకొత్తపల్లి మండల విస్తరణ అధికారి(ఈ ఓ ఆర్డీ) అవినీతిపై విచారణ జరిపించి అన్ని పంచాయతీల నిధుల వినియోగంపై విచారణ జరిపించాలని మండలంలోని ప్రజా ప్రతినిధులు ప్రజలు కోరుతున్నారు.

స్కూల్ గేమ్స్ రెజ్లింగ్‌లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

అనంతపురం సిటీ, నవంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ విభాగంలో జిల్లా క్రీడాకారులు సత్తా చాటి ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్‌తోపాటు పలు పతకాలను సాధించారు. విజయవాడలో ఈ నెల 4 నుంచి 6 వరకు జరిగిన ఏపి ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి అండర -14, అండర్-17 రెజ్లింగ్ పోటీలలో జిల్లా నుంచి అండర్-14 బాలికల విభాగంలో లావణ్య గోల్డ్ మెడల్ సాధించడంతోపాటు బెస్ట్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్ అవార్డును అందుకుంది. అదే విధంగా అండర్ -17 బాలికల విభాగంలో అనూష, యశశ్వినిలు గోల్డ్ మెడల్స్, బాలుర విభాగంలో రాఖీ, రోహిత్, రాజేష్, కార్తిక్‌లు గోల్డ్ మెడల్స్‌ను సాధించారు. లాస్యరెడ్డి, మందార, విష్ణుప్రియ, కావ్యశ్రీలు బాలికల విభాగంలో దిలీప్, భరత్, ప్రేమ్ సాగర్, దుర్గా ప్రసాద్‌లు, బాలుర విభాగంలో సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. అదే విధంగా జశ్వంత్, ప్రభాస్, యశశ్విని, రుషి వర్ధన్ బ్రౌంజ్ మెడల్స్‌ను సాధించారు. రాష్ట్రస్థాయిలో రాణించిన క్రీడాకారులను శుక్రవారం డిఈఓ ప్రసాద్‌బాబు, ఏఓ మునీర్‌లు అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ కార్యదర్శిలు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, శకుంతల, సుహాసిని, కోచ్‌లు మల్లికార్జున, శర్మాస్, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న అధికారులు

నారాలోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

నారాలోకేష్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో ఈ నెల 8వ తేది (శని వారం) రాష్ట్రస్థాయి శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనేం దుకు శుక్రవారం పుట్టపర్తి ఎయిర్‌పోర్టుకుక విచ్చేసిన రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి ఘన స్వాగతం పలికారు.

పుట్టపర్తి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటేలా శతజయంతి ఉత్సవాలు

- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం

శ్రీ సత్యసాయి జిల్లా, నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎటువంటి పారిశుద్ధ్య లోపం లేకుండా శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను నిర్వహించి పుట్టపర్తి కీర్తిని ప్రపంచానికి చాటాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో.. జిల్లాలో స్వచ్ఛంధ్రా కార్యక్రమాల అమలు, శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పుట్టపర్తిలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో కలెక్టర్ మాట్లాడుతూ...

శతజయంతి ఉత్సవాలకు ప్రణాళిక బద్ధం గా ముందస్తు ఏర్పాట్లు అన్నీ పూర్తి చేస్తున్నామని చైర్మన్ కు వివరిం చారు. ఈ సందర్భంగా పట్టణం లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు. ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వ యంగా పనులు పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్యక్ర మాలను పటిష్టంగా అమలుపర చడంపై తీసుకోవాల్సిన చర్యల గురించి స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించ బడుతోందన్నారు. భారత ప్రధానమంత్రి ఈనెల 19న పుట్టపర్తి రాబోతు న్నారనీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంకా అనేకమంది విశిష్ట అతిథులు, ప్రముఖుల, కేంద్ర మంత్రులు, ప్రముఖులు పుట్టపర్తి విచ్చేస్తున్న నేపథ్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తరఫున పారిశు ద్ధం విషయంగా ఎలాంటి లోపం లేకుండా శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నన్ని రోజులు పుట్టపర్తి పట్టణం, పరిసర ప్రాంతాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉండాలని అనే ఒక లక్ష్యంతో పని చేయడం ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతిరోజు 70 నుంచి 75 వేల మంది బాబా భక్తులు రావచ్చని అంచనా ఉందని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఒక మంత్రుల ఉప సంఘం బృందాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమాన్ని అంతా కూడా పర్యవేక్షణ చేస్తోంది. పుట్టపర్తి లో జరుగుతున్న శత జయంతి ఉత్సవానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరే షన్ తరఫున మా వంతుగా తోడ్పాటు అందించడం కొరకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సారధ్యంలో ప్రణా ళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ శత జయంతి కార్యక్రమంలో పనిచే యడానికి పుట్టపర్తి మున్సి పాలిటీకి ఉన్న వాహనాలకు అదనంగా ఈనెల 16వ తేదీ కల్లా ఒక పది వాహనాలు ప్రత్యేకంగా ఇక్కడికి పంపి స్తున్నా మన్నారు.

మాట్లాడుతున్న స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

హాజరైన సంబంధిత అధికారులు

అలాగే అదనంగా రెండు కాంపాక్టర్స్, రోడ్డుపైనున్న చెత్తను హెవీ డ్యూటీ సామర్థం కలిగిన రెండు లిటర్ పిక్చర్స్ ను పంపుతున్నామని, పుట్టపర్తి పట్టణంలో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ ఎప్పటి నుంచో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాటిని క్లీన్ చేయడం కోసం ఒక డిసిల్టింగ్ మిషన్ ను, అదేవిధంగా రోడ్లు పరిశుభ్రంగా ఉంచడా నికి ఒక స్వీపింగ్ మిషన్ కూ డా పంపుతున్నామన్నారు. ప్రత్యేకంగా టాయిలెట్ల పైన కూడా దృష్టి పెట్టి దాదాపు 250 తాత్కాలిక పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయడం, వాటికి తాగినంత నీటి వసతి కల్పించడం, అదేవిధంగా మూడు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్స్ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రైల్వే స్టేషన్ ఎయిర్పోర్టు ఇతరత్రా పబ్లిక్ ప్రాంతాలలో ఈ తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి చాలా శుభ్రంగా మైంటైన్ చేసే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఈరోజు నేను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గా కాకుండా ఒక సత్య సాయి బాబా భక్తుడిగా ఇక్కడికి రావడం జరిగిం ద న్నారు. ఈ ఉత్సవాలు విజయవంతం అవడం కోసం ట్రస్ట్ వారితో కూడా అన్ని విధాలు గా సమన్వయం చేసుకొని, వారికి పూర్తి సహాయ సహకారాలు అందించి కార్యక్రమం విజయవంతనికి కృషి చేస్తామన్నారు. సత్యసాయి బాబా ఉన్నప్పుడే 2000 సంవత్సర ంలోనే ఒక ముందు చూపుతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేశారనీ, పుట్టపర్తిలో మూడు ఎస్టీపీలు ఉన్నాయి. అందులో రెండు పనిచేయని పరిస్థి తికి వచ్చాయని తన దృష్టికి కూడా వచ్చిందన్నారు. ఈ శతజయంతి ఉత్సవాలు పూర్తయిన తర్వాత వాటిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని ఆ మూడింటిని కూడా స్వచ్ఛంద కార్పొరేషన్ తర్వాత కొత్తగా లేటెస్ట్ టెక్నాలజీ తో పనిచేసేలా చర్యలు తీసుకుంటాం అని పాత్రికేయులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అలాగే వాటిని ప్రభుత్వం తరఫున చేయడానికి సిద్ధంగా ఉన్నాం, ట్రస్ట్ వారితో కూడా సమన్వయం చేసుకొని ఆ మూడింటిని ఉపయోగంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని కూడా మరొక ప్రశ్నకు బదులిచ్చారు. ఈ సమీక్ష సమావేశం లో ఆర్డబ్ల్యూఎస్ రాష్ట్ర నోడల్ అధికారి టీ ప్రభాకర్, ఆర్డిఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పబ్లిక్ హెల్త్ అధికారి నరసింహ, డిపిఓ సమత, వివిధ శాఖల జిల్లా అధికా రులు, ఎంపీడీవోలు, శ్రీ సత్యసాయి ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ఫ్యాక్టరీల పై విజిలెన్సు అధికారుల విస్తృత తనిఖీలు

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 7 ప్రభాతవార్త

అనంతపురము ఉమ్మడి జిల్లా ప్రాంతీయ నిఘా అధికారి వై బి పి టి ఏ.. ప్రసాద్ ఆదేశాల మేరకు విజి లెన్స్ అధికారులతో వాణిజ్యపన్నుల శాఖ అధికారులు, తూనీకల, కొలతల అధికారులు, పొల్యూషన్ బోర్డ్ అధికారులు, లేబర్ ఆఫీసర్ మరియు ఎలెక్ట్రిక్ సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా శ్రీ సత్య సాయి జిల్లా, హిందూపురం మండలంలోని స్టీల్ ఫ్యాక్టరీల ను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. స్టీల్ ఫ్యాక్టరీ యజమానులు హిందూపురం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కుబేర స్టీల్ అండ్ పవర్. హిందూపురం మండలం గొల్లపల్లి గ్రామంలో ఎల్.ఎల్. పి. ప్లాట్ నెంబర్‌లో తనిఖీ సమయమున ఫ్యాక్టరీ అనుమతి పత్రాలను, భౌతిక నిల్వలను మరియు ఇతర రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. మరియు తూనీకల , కొలతల అధికారులు ద్వారా గుర్తించిన లోపాలకై ఒక్కొక్క ఫ్యాక్టరీ యజమానికి లెగల్ మెట్రోలో పై యాక్ట్ , 2009 ప్రకారం ఐదు లక్షలు అనగా మొత్తం 10 లక్షల రూపాయల జరిమానా విధించామన్నారు. తదుపరి విచారణకై మరియు పై ఫ్యాక్టరీలకు సంబంధించిన పత్రాలు, రెజిస్టర్లను జప్తు చేశామన్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు ఎస్. జమాల్ బాష, బి. సురేష్ కుమార్, డి సి టి ఓ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కృష్ణవేణి, శ్రీనివాసులు, పోతులయ్య, ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్. మురళీకృష్ణ; సంజీవరాజు; తూనీ కల , కొలతల అధికా రులు. శివశంకర్; పొల్యూ షన్ బోర్డ్ అధికారులు: కృష్ణారెడ్డి; లేబర్ ఆఫీసర్ శేఖర్ బాబు మరియు ఎలెక్ట్రిక్ సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు సురేష్ బాబు మరియు విజిలె న్స్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టీల్ ఫ్యాక్టరీలు తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

గౌతం రెడ్డిపై దాడి అమానుషం

- గౌతం రెడ్డికి రక్షణ కల్పించాలి

- వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి ట్రేడ్ యూ